
ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet Edition
సోమ వారం 22 ఏప్రిల్ 2025 | www.prajaaswaramdaily.com | 2 pm

# హైకోర్టులో కేటీఆర్‌కు ఊరట

**ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసిన న్యాయస్థానం**

**కాంగ్రెస్ ప్రతిష్ఠను దెబ్బతీశారంటూ ఆత్రం సుగుణ ఫిర్యాదు**

హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు పోలీసు స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను హైకోర్టు కొట్టివేసింది. గతేడాది సెప్టెంబర్‌లో కేటీఆర్‌పై ఉట్నూరు పీఎస్‌లో కేసు నమోదైంది. కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయనపై కేసు నమోదు అయింది. మూసీ ప్రక్షాళణ పేరుతో ప్రభుత్వం 25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందని కేటీఆర్ చేసిన ఆరోపణలు తమ పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీశారంటూ కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ ఫిర్యాదు చేశారు. దీంతో ఆదిలాబాద్ జిల్లా

ఉట్నూరు పోలీసు స్టేషన్‌లో 2024 సెప్టెంబరు 30న కేసు నమోదైంది. కేసును కొట్టివేయాలని కోరుతూ కేటీఆర్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఇరువైపుల వాదనలు విన్న కోర్టు తాజాగా ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసింది.

# తెలంగాణలో ఓ కుటుంబానికే జాబ్స్

**డిప్యూటీ సీఎం భట్టి**

**ఖమ్మం జిల్లా మధిరలో మెగా జాబ్ మేళా**

**ఒకేరోజు 5 వేల మందికి ఉపాధి**

**ఉద్యోగాలు పొందిన వారికి నియామక పత్రాలు ..**




ఖమ్మం : తెలంగాణ తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం అని, తెలంగాణ తెచ్చుకున్నాక ఓ కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో నిరుద్యోగులందరికీ పారదర్శకంగా ఉద్యోగాలు ఇస్తు న్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో పేపర్ లీకేజీలతో సమయం అయిపోయిందని, కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగులకు పారదర్శకంగా ఉద్యోగాలు కల్పిస్తున్నా మన్నారు. ఖమ్మం జిల్లా మధిరలో మెగా జాబ్ మేళా జరిగింది. ఒకేరోజు 5 వేల మందికి ఉపాధి దక్కింది. ఉద్యోగాలు పొందిన వారికి డిప్యూటీ సీఎం భట్టి నియామకపత్రాలు అందజేశారు.

మెగా జాబ్ మేళా కార్యక్రమంలో విక్రమార్క మాట్లాడుతూ... గత పది సంవత్సరాల్లో నిరు ద్యోగులు, ఉద్యోగులు ఫలితాలు సాధించలేక పోయారు. ప్రజా ప్రభుత్వంలో మూడంచల్లో ఉద్యోగాల కల్పిస్తున్నాం. ఒకటి ప్రభుత్వ ఉద్యోగాలు, రెండు బహుళ జాతి సంస్థలకు వనరులు ఏర్పాటు చేసి రాష్ట్ర యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు, మూడు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు రాజీవ్ యువ వికాసం, జాబ్ మేళాలు. 5,000 మందికి యువతకు ఉపాధి కల్పించేందుకు హైదరాబాదులో మరో నాలెడ్జ్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్ర వనరులు, రాష్ట్ర భవి ష్యత్తుకు, జీడీపీ పెరుగుదలకు, కుటుంబానికి, సమా జానికి పెద్ద ఎత్తున యువత ఉపయోగపడాలి. ప్రతి ఆలోచన మంచిది అయితే మంచి ఫలితాలు సాధిస్తారు. యువత మత్తు పదార్థాలు, సంఘవిద్రోహశ క్తులకు దూరంగా ఉండాలి. చివరి దశలో తల్లి దండ్రులు బాధపడకుండా యువత చూసుకోవాలి' అని అన్నారు.

# మూడేళ్లకే కూలిన కాళేశ్వరం

**మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి**



నిజామాబాద్: రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి రూ.లక్ష కోట్లు అప్పు తెచ్చి కాళేశ్వరం నిర్మించారు. బీఆర్ ఎస్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలి పోయింది'' అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న ధాన్యం బోనస్ డబ్బులను త్వరలోనే విడుదల చేస్తామని మంత్రి ఉత్తమ్‌కు మార్ రెడ్డి తెలిపారు. నిజామాబాద్‌లో 'రైతు మహోత్సవం' ప్రారంభోత్స వంలో ఆయన మాట్లాడారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మించి ఉంటే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు ఎంతో ఉపయోగం ఉండేదన్నారు. గత ప్రభుత్వం సాగునీటిపై రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసినా.. అదనంగా ఒక్క ఎకరానికీ నీరు ఇవ్వలేదని విమర్శించారు. నిజాంసాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టులను నిర్మించింది కాంగ్రెస్ హయాంలోనేనని చెప్పారు. ''ఉమ్మడి నిజామా బాద్ జిల్లాకు మరిన్ని చెక్ డ్యామ్‌లు మంజూరు చేస్తాం. రైతు పక్షపాతిగా ఈ ప్రభుత్వం సాగుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోంది.

**రైతుబంధు ఇచ్చి మిగతా అన్ని పథకాలు...**

**: మంత్రి తుమ్మల**

పసుపు పంటకు మద్దతు ధర వస్తేనే.. పసుపు రైతు తలెత్తుకుని ఉండగలడని మంత్రి తుమ్మల నాగే శ్వరరావు అన్నారు. రైతు సంక్షేమ కార్యక్ర మాల్లో తెలంగాణకు సాటి వచ్చే రాష్ట్రం మరొకటి లేదన్నారు. రాష్ట్రానికి పసుపుపారాణి లాంటిది నిజామాబాద్ జిల్లా అని పేర్కొన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు ఒకే విడతలో రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు.

''గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చి మిగతా అన్ని పథకాలను నిలిపివేసింది. అకాల వర్షాలకు పంట నష్టపోయిన వారికి త్వరలోనే పరిహారం అందజేస్తాం. బీఆర్ ఎస్ హయాంలో పదేళ్ల పాటు వ్యవసాయ యంత్ర పరికరాలను ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ వాటి పంపిణీని పునరుద్ధరించింది. ప్రతి జిల్లాలో ఆయిల్‌పామ్ పరిశ్రమ ఏర్పాటు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఈ సాగు పెరగాల్సి ఉంది. 4 ఎకరాల వరిసా గుతో వచ్చే లాభం ఎకరం ఆయిల్‌పామ్ తోటతో వస్తుంది''అని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.





# రేవంత్ రెడ్డికి రాహుల్ లేఖ

**'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని కోరిన ఏఐసీసీ అగ్ర నేత**

ఢిల్లీ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. రాష్ట్రంలో యువత హత్యలను నిరోధించేందుకు 'రోహిత్ వేముల' చట్టాన్ని తీసుకురావాలని ఆ లేఖలో కోరారు. రోహిత్ వేముల, పాయల్ తడ్వీ, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్తు ఉన్న యువకులు అర్ధాం తరంగా తమ జీవితాలను ముగించారని ఆ లేఖలో పేర్కొన్నారు. ఇలాంటి ఆత్మహత్యలను నివారించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో యువత హత్యలను ఆపేందుకు ఈ కొత్త చట్టాన్ని తీసుకురావాలని ఆయన సూచించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, రోహిత్ వేములతో పాటు లక్షలాది మంది ఎదుర్కొన్న వివక్షను ఇతరులు ఎదుర్కోకుండా ఉండేందుకు 'రోహిత్ వేముల' చట్టాన్ని తీసుకురావాలని సూచించారు. రాహుల్ గాంధీ రెండు రోజుల క్రితం కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు కూడా 'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని లేఖ రాశారు.

## బీఆర్ఎస్ , కాంగ్రెస్, మజ్లిస్‌వి

# కుమ్మక్కు రాజకీయాలు


**కారు గుర్తు పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయడంలేదు**

**మజ్లిస్ తో కాంగ్రెస్ ములాఖత్ - కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

హైదరాబాద్: నగరంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో బీఆర్ ఎస్ ఎందుకు పోటీ చేయడం లేదో ఆ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. అత్యధిక ఓట్లు ఉన్నా ఏ ప్రాతిపదికన పోటీ చేయడం లేదో చెప్పా లన్నారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కేసీఆర్‌కు తమ పార్టీ కార్పొరేటర్లపై నమ్మకం లేదన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్‌కు వెళ్లొద్దని వారికి చెబుతున్నా రన్నారు. మజ్లిస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కైందని ఆరోపించారు. ఆ మూడు పార్టీల నిజస్వరూపం బయటపెట్టాలనే బీజేపీ పోటీ చేస్తోం దన్నారు. ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధి స్తుందని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. భారాస, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల కుమ్మక్కు రాజకీయాలను ప్రజలు అర్థం చేసుకున్నారని చెప్పారు.



# పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత



వాటికన్ సిటీ: కేథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ (88) భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం కన్నుమూశారు. ఆయన కొంత కాలంగా శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యూమోనియా, కిడ్నీ సమస్యలతో తీవ్రంగా బాధప డ్డారు. ఫిబ్రవరి 14 నుంచి ఆయన 38 రోజుల పాటు ఆసు పత్రిలో చికిత్స పొందిన అనంతరం గత నెల డిశ్చార్జి అయ్యారు. ఆయన మృతి విషయాన్ని వాటికన్ వర్గాలు ధ్రువీకరించాయి. 2013లో 16వ పోప్ బెనిడెక్ట్ తర్వాత ఫ్రాన్సిస్ ఈ బాధ్యతలు చేపట్టారు. పోప్ ఫ్రాన్సిస్ తన మరణానికి కొన్ని గంటల ముందు కూడా ఈస్టర్ పర్వదినాన భక్తులకు సందేశం ఇచ్చారు. వాటికన్ నగరంలోని పీటర్స్ స్క్వేర్‌లో దాదాపు 35,000 మందిని ఉద్దేశించి ఆయన ప్రపంచం కోసం సందేశం ఇచ్చారు.

# చెన్నమనేని జర్మన్ పౌరుడే

హైదరాబాద్ : హైకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వ విప్ ఆదిశ్రీ నివాస్ కు 25లక్షల డీడీని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చెన్న మనేని రమేశ్ అందించారు. జర్మన్ పౌరసత్వం ఉండి తప్పుడు పత్రాలతో ఎన్నికల్లో పోటీ చేశారని చెన్నమనేని రమేశ్ పౌరసత్వంపై ఆది శ్రీనివాస్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సుదీర్ఘకాలం విచారణ కొనసాగింది. వాదనల అనంతరం చెన్నమనేని రమేశ్ కు జర్మన్ పౌరసత్వం ఉన్నట్లు హైకోర్టు తేల్చింది. ఈ విషయంలో తప్పుదోవ పట్టించినందుకు చెన్నమనేని రమేశ్ పిటిషనర్ ఆది శ్రీనివాస్ కు 25 లక్షల రూపాయలు చెల్లిం చాలని కోర్టు ఆదేశించింది. న్యాయసేవ ప్రాధికార సంస్థకు మరో 5 లక్షలు చెల్లించాలని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పు మేరకు చెన్నమనేని రమేష్ జరిమానా నగదును డీడీల రూపంలో తన న్యాయవాది ద్వారా అందజేశారు.

